గద్దర్‌కు ఘన నివాళి



జగిత్యాలలో నివాళి అర్పిస్తున్న సీనియర్ సిటిజన్స్



పెగడపల్లిలో కాంగ్రెస్ నాయకుల నివాళి

జగిత్యాలజోన్: గద్దర్ మృతికి జగిత్యాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.జగిత్యాల జైత్రయాత్రతో పాటు పేద ప్రజలను చైతన్యం చేసేందుకు గద్దర్ చేసిన ఆట, పాటల గురించి తమతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాటిపెల్లి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీటి రామక్రిష్ణారావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

జగిత్యాల: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో హరి అశోక్‌కుమార్, విశ్వనాథ్, సతీశ్‌రాజు, ప్రకాశ్‌రావు, యాకూబ్, విజయ్, యూసూఫ్, పాల్గొన్నారు.

ధర్మపురి: గద్దర్ అకాల మరణం రాష్ట్రానికి తీరని లోటని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ అన్నారు. ధర్మపురి పట్టణంలోని నంది కూడలి వద్ద సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రాయికల్: తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా గాయకుడు గద్దర్‌కు సోమవారం రాయికల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, నాయకులు నర్సయ్య, భూమయ్య, దిలీప్, నరేశ్,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంతాపం

పెగడపల్లి:ప్రజాకవి, గాయకుడు గద్దర్ మృతి కళారంగానికి తీరనిలోటని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. పెగడపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం గద్దర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో మున్సిపల్ కార్మికుల నివాళి



రాయికల్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

కార్మికుల సంతాపం

మెట్‌పల్లి: ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సంతాపం తెలిపారు. కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ తర్వాత రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందిస్తున్న ఆర్యవైశ్యులు

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో సోమవారం ఆర్యవైశ్యులు తహసీల్దార్ రవికిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.200 కోట్లు కేటాయించాలని బీసీలకు ఇస్తున్నట్లుగా పేద ఆర్యవైశ్యులకు రూ. 1 లక్ష ఆర్థికసాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభు, ఏపీఎం శంకర్ ఇద్దరే అధికారులు హాజరు కాగా, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు జక్కు దయాకర్, గౌరవ అధ్యక్షుడు ఉటూరి ప్రదీప్, ప్రధాన కార్యదర్శి రవితేజ, ఉపాధ్యాక్షులు మహాజన్ నరేందర్, సభ్యులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున జర్నలిస్టులు

రాయికల్: మండలంలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సోమవారం టీయూడబ్ల్యూజేహెచ్ 143 మండల అధ్యక్షుడు నాగిరెడ్డి రఘుపతి ఆధ్వర్యంలో తహసీల్దార్ ఖయ్యూంకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు లక్ష్మణ్, వాసం లింబాద్రి, ఎద్దండి జితేందర్, రంజిత్, మారుతి, మహేశ్, సుజిత్, నర్సయ్య పాల్గొన్నారు.

నాలాలు ఆక్రమిస్తే చర్యలు



టేలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మెట్‌పల్లి: నాలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్ అన్నారు. పట్టణంలోని వేంపేట రోడ్‌లో నాలాలపై సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మురుగు నీరు వెళ్లకుండా ఆటంకం కలిగిస్తున్న మూడు టేలాలను తొలగించి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. నాలాల ఆక్రమణలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్‌కు సహకరించాలని కోరారు.

చిన్నారి వైద్యానికి ఎంపీ సతీమణి ఆర్థికసాయం



శస్త్ర చికిత్స అనంతరం పాపతో ప్రియాంక

కోరుట్ల రూరల్: మండలంలోని జోగిన్‌పెల్లి గ్రామానికి చెందిన సైదు గణేశ్–సంజన దంపతుల పాప శస్త్ర చికిత్స కోసం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సతీమణి ధర్మపురి ప్రియాంక రూ. 75 వేలు ఆర్థికసాయం అందించారు. గణేశ్–సంజనలకు 15 రోజుల క్రితం పాప జన్మించగా ఊపిరితిత్తుల వాల్వ్‌లు సన్నగా ఉండటంతో వైద్యులు ఆపరేషన్ అవసరమని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంపీ సతీమణి అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ నుంచి ఆర్థికసాయం అందించారు. శస్త్ర చికిత్స అనంతరం ప్రియాంక ఆస్పత్రికి వెళ్లి పాప ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెగడపల్లి:అసెంబ్లీ ఎన్నికలకుగ్రామాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను సోమవారం తహసీల్దార్ ఎంఏ ఫరూక్ సందర్శించారు. మండలంలోని వెంగళాయిపేట, రాములపల్లి, దీకొండ్, రాములపల్లి, ల్యాగలమర్రి, ఎల్లాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించి పోలింగ్ కేంద్రాల్లోని వసతులపై ఆరా తీశారు. ఆయన వెంట ఆర్‌ఐ శ్రీనివాస్ ఉన్నారు.

చెక్కు అందజేత

కథలాపూర్: మేడిపెల్లి మండలకేంద్రానికి చెందిన రాములు అనే వ్యక్తికి రూ. 28 వేలు సీఎమ్మార్‌ఎఫ్ చెక్కును సోమవారం ప్రజాప్రతినిధులు అందజేశారు. మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు రాములు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మకీలీ దాస్, నాయకులు కృష్ణ,పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతో ప్రధాన రహదారి మూసివేత



ధర్మపురిలో మూసివేసిన ప్రధాన రహదారి

ధర్మపురి: పట్టణంలో చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులతో ప్రధాన రహదారి మూసివేయడంతో వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ధర్మపురిలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నారు. వాహనాల రాక పోకలతో పనులకు అంతరాయం కలుగుతుందని భావించి ప్రధాన రహదారికి ఇరువైపులా బారీకేడ్లు, జేసీబీలు, ఇసుక, కంకర కుప్పలు పోయడంతో వాహనాల రాక పోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. రహదారి మూసి వేయడంతో వాహన దారులు, పాద చారులు ఇబ్బందులు పడ్డారు. అభివృద్ధి పనులు చేపట్టినప్పుడు ఒక వైపు రహదారి వదలిపెట్టి పనులు చేయాలిగానీ.. రహదారిని పూర్తిగా మూసివేయడం సరైంది కాదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి మూసి వేయడంతో కాశెట్టివాడ, హన్మాన్‌వాడ ప్రజలు రోడ్డుకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ వార్డులో ఏదైనా ప్రమాదం జరిగినా, ఎవరైనా అనారోగ్యానికి గురైనా అంబులెన్సు, ఫైరింజన్ రాని పరిస్థితి నెలకొందని, రోడ్డుకు అడ్డంగా వేసిన వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

రెండో ‘ఏఎన్‌ఎం’ లను రెగ్యులర్ చేయాలి



వినతిపత్రం అందిస్తున్న రెండో ఏఎన్‌ఎంలు

మల్లాపూర్: ‘రెండో ఏఎన్‌ఎం’ లను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని రెండో ఏఎన్‌ఎం సంఘం అధ్యక్షురాలు అంజలి అన్నారు. మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ వాహినికి రెండో ఏఎన్‌ఎంలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో వైద్య సిబ్బందితో కలిసి ఏఎన్‌ఎంలు అందించిన నిరూపమానమైనవన్నారు. ప్రాణాలకు తెగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడారని, అలాంటి ఏఎన్‌ఎంలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని, జీవో నెంబర్ 16ను వెంటనే అమలు చేయాలని, ఏఎన్‌ఎంల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెండో ఏఎన్‌ఎంలు కోమల, విజయలక్ష్మి, సుశీల, కవిత, భాగ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, కౌన్సిలర్లు

కోరుట్ల రూరల్: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్‌లో చైల్డ్ హెల్ప్‌లైన్ పై జిల్లా చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రజిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు, హెల్ప్ లైన్ నంబర్ 1098 పై వివరించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టం తదితర అంశాలను వివరించారు. హెల్ప్‌లైన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సైని మిథ్యు, కౌన్సిలర్లు సత్యం, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మల్లాపూర్: బాలింతలు, గర్భిణులు, మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని సర్పంచ్ కడకుంట్ల సాయికుమార్ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవంలో ఎంపీటీసీ మైస లక్ష్మితో కలిసి పాల్గొన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఆహారమని అన్నారు. తల్లి బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపే ముర్రు పాలు పట్టించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ నేరెళ్ల మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వెల్గటూర్: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వెల్గటూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నవజాత శిశువులకు ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పోషికాహారం తల్లిపాలేనని, తల్లి పాల విశిష్టతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కోశాధికారి చంద్రమౌళి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్మికులు

ఇబ్రహీంపట్నం: తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతూ సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట తలకిందులుగా తపస్సు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సంఘం మండల ఉపాధ్యక్షుడు అనంతకుమార్, ప్రధాన కార్యదర్శిరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి:మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులకు చేస్తున్న సమ్మెకు సోమవారం బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. నెల రోజులుగా కార్మికులు చేపట్టిన సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొముల్లెల్లి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, నాయకులు పాల్గొన్నారు.

మల్యాల: పంచాయతీ కార్మికులు తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ సోమవారం నినాదాలు చేశారు. మల్యాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టిన దీక్షా శిబిరంలో పారిశుధ్య కార్మికులు నినాదాలతో హోరెత్తించారు. పనికి తగిన సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పే స్కేలు అమలు చేయాలంటూ నినాదాలు చేశారు.

బాధిత కుటుంబానికి గ్రంథాలయ చైర్మన్ పరామర్శ

కథలాపూర్: మండలంలోని పోతారంలో మాజీ సర్పంచ్ ముస్కెం సత్యనారాయణ ఇటీవల మృతిచెందగా, బాధితకుటుంబాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపెల్లి చంద్రశేఖర్‌గౌడ్ సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థికసాయం అందించారు. మృతుడి కూతురిని ఉన్నత చదువులు చదివించేందుకు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు వన్నెల రాజాగౌడ్, బొమ్మ రాజేశం, అల్లకొండ లింగంగౌడ్, బొల్లెపల్లి శ్రీనివాస్‌గౌడ్, నారాయణ, లక్ష్మిరాజం ఉన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్లలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలని ముందస్తుగా టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి దివ్యశ్రీ, సర్పంచ్ జవిడి ప్రతాప్‌రెడ్డి, జేవీవోలు కట్కం రమేశ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి మండలంలో..

మేడిపెల్లి మండలం వల్లంపెల్లిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు సోమవారం వేశారు. అనంతరం పశువుల యజమానులకు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాకాలంలో పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి వెన్నెల, సర్పంచ్ వెల్మ సమత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

‘చలో కోరుట్ల’ విజయవంతం చేయాలి

రాయికల్: పద్మశాలీల సమస్యల పరిష్కారానికి ఈనెల 13న కోరుట్లలో జరిగే రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని జిల్లా పద్మశాలీ సంఘం కోశాధికారి తుమ్మ రాజేశం పిలుపునిచ్చారు. సోమవారం రాయికల్ మండలం భూపతిపూర్, ఇటిక్యాల, కొత్తపేట, మైతాపూర్, ఆలూరు, రామాజీపేట, కుమ్మరిపల్లి, భూపతిపూర్ గ్రామాల్లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో భూపతిపూర్ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, నాయకులు సతీశ్, పారిపల్లి నారాయణ, ఉడుత రాజగంగారాం, గంగరాజం, శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

గొడుగులు పంపిణీ

కోరుట్ల: పట్టణంలోని వీది వ్యాపారులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ సోమవారం గొడుగులను పంపిణీ చేశారు. పట్టణంలోని కొత్త బస్టాండ్, గోదాం రోడ్, మెయిన్‌రోడ్, గడిబురుజు, కూరగాయాల మార్కెట్లో రోడ్డుపక్కన కూరగాయల వ్యాపారస్తులకు ఎండ, వాన నుంచి కాపాడుకునేందుకు వీలుగా పెద్దగా బీజేపీ కమలం పువ్వు గుర్తుతో తయారు చేసిన ప్రత్యేక గొడుగులను నవీన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు, కార్యవర్గ సభ్యుడు సుదవేణి మహేష్, కౌన్సిలర్లు మాడవేణి నరేశ్, పెండెం గణేశ్, నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ సెంట్రల్ టీం సందర్శన



ఆలూరులో పరిశీలిస్తున్న సెంట్రల్‌టీం సభ్యులు

రాయికల్: మండలంలోని ఆలూరు, అల్లీపూర్, కిష్టంపేట గ్రామాల్లో సోమవారం స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 సెంట్రల్ టీం సభ్యులు మధు, ఆయాజ్, నరేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మరుగుదొడ్ల వాడకం, మురికినీటి నిర్వహణ, తడి, పొడి చెత్త నిర్వహణ వంటి పనులను పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో సుష్మ, ఎస్‌బీఎం కో–ఆర్డినేటర్ చిరంజీవి, ఏపీఎం చక్రవర్తి, సర్పంచులు భాగ్యలక్ష్మి, గంగారెడ్డి, జాన స్వరూప పాల్గొన్నారు.

ఘనంగా చేనేత దినోత్సవం



చేనేత దినోత్సవంలో కాంగ్రెస్ నాయకులు

జగిత్యాలటౌన్: చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ప్రస్తుత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతను చిన్నచూపు చూస్తుండటంతో చేనేత కార్మికులకు ఉపాధి కష్టంగా మారిందన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి,నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, ఎలిగేటి నర్సయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొండగట్టు: కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలీ సేవా సంఘంలో పట్టణ అధ్యక్షుడు చెన్న దేవేందర్ కార్యవర్గం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాజేంద్రప్రసాద్, కోశాధికారి గాలిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

గొల్లపల్లి: చేనేత దినోత్సవాన్ని మండల కేంద్రంలో పద్మాశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కండేయ,నేత కార్మికుల చిత్రపటాలకు పుష్పాభిషేకం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమాల్లో అధ్యక్షుడు చౌటపెల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య ప్రధాన కార్యదర్శి, కోశాధికారి అందె లక్ష్మణ్, అంకం లింబాద్రి, ఉపాధ్యక్షులు ఎలుగందుల శంకర్,గౌరవ అధ్యక్షుడు గాజంగి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం రాయికల్ పట్టణంలోని పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ విగ్రహం వద్ద జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఆరాధ్యులు కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు విశ్వనాథం,కార్యదర్శి లక్ష్మీనారాయణ, యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాల్లో ధ్రువీకరణ పత్రాలు నిల్

గొల్లపల్లి: మండలంలోని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని మీ సేవ కేంద్రాలలో ధ్రువీకరణ పత్రాల నిజ ప్రతి కాపీల కొరత ఏర్పడింది. గృహలక్ష్మి పథకం కోసం ప్రభుత్వం జారీ చేసిన వాటిలో కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుతో పాటు కోరింది. తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆదాయ,కులం ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు అర్జీలు సమర్పించగా అధికారులు పరిశీలించి సంతకాలు చేశాక నిజ ధ్రువీకరణ పత్రాల ప్రింటింగ్ కోసం మీ సేవ కేంద్రాల నుంచి ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు మీ సేవ నుంచి పొందవలసి ఉంటుంది. ఈ క్రమంలో వారి వద్ద కులం,ఆదాయం ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలు అందుబాటులో లేక పోవడంతో వాటి కోసం వచ్చిన ప్రజలకు తమ వద్ద ధ్రువీకరణ పత్రాల నిజప్రతి కాపీలు లేవని తిప్ప పంపిస్తున్నారు.ఈ నెల 10 వరకు గడువు ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తు చేసుకుంటున్న వారు ధ్రువీకరణ పత్రాలు లేక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

‘డిజిటల్ కీ తయారీలో జాప్యం’

జగిత్యాల: కొత్త కమిషనర్ వచ్చి వారం రోజులైనా ఇంతవరకూ డిజిటల్‌కీ తయారు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని 35వ వార్డు కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ అన్నారు. సోమవారం తన నివాసంలో ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీకి ఈనెల 7న కొత్త కమిషనర్ వచ్చారని, కానీ ఇప్పటి వరకు డిజిటల్ కీ తయారు చేయించకుండా పాత కమిషనర్ నరేశ్‌తో పాత ఫైల్‌పై, పేమెంట్స్‌కు సంబంధించిన రికార్డులపై సంతకాలు చేయిస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కమిషనర్ వచ్చి వారం రోజులు అవుతున్నా ఇప్పటి వరకు డిజిటల్ కీ ఇవ్వలేదని, డిజిటల్ కీకి రెండు రోజులు సరిపోతుందని, కానీ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారన్నారు. గృహలక్ష్మి పథకానికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరముంటాయని, తహసీల్దార్లకు కూడా డిజిటల్ కీస్ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డిజిటల్ కీలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

విధుల్లో చేరని తహసీల్దార్ !

సారంగాపూర్: ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్ల బదిలీలు చోటుచేసుకోగా ఇప్పటి వరకు సారంగాపూర్‌కు బదిలీ అయిన ప్రసాద్ విధుల్లో చేరకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సారంగాపూర్ తహసీల్దార్‌గా పనిచేసిన రవీందర్‌రావు ఆగస్టు 1న బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నిజామాబాద్ నుంచి వచ్చిన ప్రసాద్ ఇప్పటికీ జాయిన్ కాకపోవడంతో గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

మల్లాపూర్: రైతులకు అనుమతి లేకుండా ఫెస్టిసైడ్స్‌ను ఫర్టిలైజర్ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో లావణ్య హెచ్చరించారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని సాతారంలో ఫర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయశాఖ సిబ్బందితో కలిసి ఆమె తనిఖీ చేశారు. అన్ని దుకాణాల్లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉన్నాయన్నారు. తనిఖీ చేసిన దుకాణాల్లో ఎరువుల నమునాలు సేకరించి నాణ్యత పరీక్షకు హైదరాబాద్ ల్యాబ్‌కి పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంట ఏఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

‘చలో హైదరాబాద్’ విజయవంతం చేయండి

ధర్మపురి: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలంటూ ఈనెల 12న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్‌కుమార్ కోరారు. మండలంలోని దొంతాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు గోవర్ధన్, వొజ్జల మహేశ్, రమేశ్, బండారి సతీశ్, సింధూజ, సునీత తదితరులున్నారు.

సంపద వనంలో మొక్కలు నాటి సంరక్షించాలి

ఇబ్రహీంపట్నం: సంపద వనాలలో పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో ప్రభు కోరారు. సోమవారం మండలకేంద్రంలోని ఎస్సారెస్పీ క్యాంపులో సంపద వనంలో మొక్కలు నాటేందుకు ఉపాధి కూలీలు తవ్వుతున్న గుంతలను పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వివిధ రకాల పండ్ల మొక్కలు నాటి పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ సుఖన్య, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య, లస్కర్ లక్ష్మీనారాయణ,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బీఎస్పీలో పలువురి చేరిక

ధర్మపురి: పట్టణంలోని తెనుగువాడకు చెందిన యువకులు సోమవారం బీఎస్పీలోకి చేరినట్లు నాయకులు జెట్టి శ్రీనివాస్, మందుల నాగేశ్ తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బతుకులు బాగు పడాలంటే బహుజన రాజ్యం రావల్సిందేనన్నారు. అనంతరం యువకులను పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, ఉమేశ్, గోపి, నాగరాజు తదితరులున్నారు.

అభ్యసన సామర్థ్యాల పెంపు కోసమే తొలిమెట్టు

వెల్గటూర్: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెరుగుదలకు తొలిమెట్టు ఎంతగానో తోడ్పడుతుందని సమగ్రశిక్ష జిల్లా సెక్టోరియల్ అధికారి సీహెచ్ సత్యనారాయణ అన్నారు. సోమవారం ఎండపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు ఇంగ్లిష్ శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. తరగతికి తగిన అభ్యసనాసామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శిక్షణ కోర్సు డైరెక్టర్, మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, మండల నోడల్ అధికారి లచ్చయ్య, సహాయ కోర్సు డైరెక్టర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు, ఇంగ్లిష్ టీచర్లు పాల్గొన్నారు.

పీఆర్సీ పెంపు ప్రకటనపై సీఎంకు కృతజ్ఞతలు

జగిత్యాల: ఉద్యోగులకు, పెన్షనర్లకు పీఆర్సీ ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్షనర్లు రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములేనని చెప్పడం ఆనందకరమన్నారు. కార్యక్రమంలో హరి అశోక్‌కుమార్, బొల్లం విజయ్, గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాశ్‌రావు, యాకూబ్, సత్యనారాయణ పాల్గొన్నారు.